క్లుప్తంగా

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

చిన్నకోడూరు(సిద్దిపేట): బీసీలు రాజ్యాధికారం పొందడమే లక్ష్యంగా పోరాటం కొనసాగిస్తామని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్ అన్నారు. చిన్నకోడూరులో ఆదివారం ర్యాలీ నిర్వహించి, సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా గత యేడాది ఏప్రిల్ 15న హైదరాబాద్‌లో ఆవిర్భవించిన సాధన సమితి ఆధ్వర్యంలో బీసీల ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకుపోయామన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభు, నాయకులు రవి, శ్రీకాంత్, లక్ష్మణ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి



రికార్డులు పరిశీలిస్తున్న హరికృష్ణారెడ్డి

తొగుట(దుబ్బాక): రైతుల సంక్షేమానికి సొసైటీ ఎల్లవేళలా కృషి చేస్తుందని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేటలో సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాతూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులతో మాట్లాడి ఎల్లారెడ్డి సొసైటీ గోదాంకు యూరియా తీసుకు వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, మాజీ సర్పంచ్ నర్సింహులు, సొసైటీ సీఈఓ గంగారెడ్డి, ఏఈఓ నాగార్జున పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్



చెక్కులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

గజ్వేల్‌రూరల్: మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆరోపించారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌కు చెందిన పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలను ప్రకటించి అసమర్థపాలనతో ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారన్నారు. కేసీఆర్ పాలనలో మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అమలు చేశారని, పింఛన్ల పెంపుతోపాటు ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దిన్, కిష్టారెడ్డి, సత్యనారాయణగౌడ్, కర్ణాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం హుస్నాబాద్ డివిజన్ ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ సలహాదారులు తాడూరి సురేశ్, గూళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా ముక్కెర రాజు యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బైరగోని రాము, కోశాధికారిగా కొడముంజ రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా బోయిని సంపత్, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు



మాట్లాడుతున్న సూర్యవర్మ

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని రావురుకుల గ్రామంలోని పురాతన వెంకటేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు, స్టేట్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్కరసు సూర్యవర్మ తెలిపారు. రావురుకుల గ్రామంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆలయ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, నాయకులు పరశురాములు, సాయిరాం, శ్రీనివాస్, నారాయణరెడ్డి, అశోక్, రాము, విష్ణు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విస్తరించారు.. విస్మరించారు

ప్రధాన రహదారిని విస్తరించిన అధికారులు అందుకు అనుసంధానంగా ఉన్న రోడ్లను మాత్రం విస్మరించారు. మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడం, రోడ్లకు రెండువైపులా గుంతలు ఉండటంతో గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు.

మూల మలుపుల వద్ద ప్రమాదాలు

- పట్టించుకోని అధికారులు
- స్థానికులు, వాహనదారుల ఇబ్బందులు



రాంపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ప్రమాదకరంగా రోడ్డు

నంగునూరు(సిద్దిపేట): సిద్దిపేట నుంచి హన్మకొండ రహదారి నేషనల్ హైవేగా గుర్తించి నాలుగేళ్ల కిందట రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి పూర్తి చేశారు. బ్రిడ్జిల వద్ద తారు రోడ్డును ఆనుకొని సీసీ లేకపోవడంతో జాయింట్ల వద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు.

అపాయకరంగా అనుసంధాన రోడ్లు

ప్రధాన రహదారిని ఆనుకొని ముండ్రాయి వద్ద కోనాయిపల్లి, వెంకటాపూర్ వెళ్లే రోడ్డు పక్కన గుంతలు ఏర్పడడంతో నీరు నిలిచి గ్రామస్తులతో పాటు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పాలమాకుల వద్ద వెంకటాపూర్, ఓబులాపూర్, అప్పలాయిచెర్వు, రాంపూర్ క్రాసింగ్, జేపీతండా, బద్దిపడగ వద్ద సిద్దన్నపేట, దర్గపల్లి వెళ్లే కూడలి, జ్యోతిరామ్‌తండా వెళ్లే దారులు ప్రమాదకరంగా మారాయి. ఆయా గ్రామాల నుంచి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక నేషనల్ హైవేపై వెళ్లే బారీ వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.



బద్దిపడగ- సిద్దన్నపేట రోడ్డు పక్కన ఉన్న ఇళ్ల పరిస్థితి

ఎత్తుపెరగడంతో ఇబ్బందులు



ప్రధాన రహదారి నుంచి సిద్దన్నపేట వెళ్లే రోడ్డు పక్కన 20 సంవత్సరాల కిందట కట్టుకున్న ఇళ్లు మీటరుకు పైగా ఎత్తు కావడంతో ఇళ్లలోకి వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. వర్షానికి నీరు కిందికి ప్రవహించడంతో కయ్యలు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

- వేముల కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్, బద్దిపడగ

ప్రమాదకరంగా రాంపూర్ క్రాస్‌రోడ్డు



రోడ్డును విస్తరించిన గుత్తేదార్ రాంపూర్ క్రాస్ రోడ్డు రోడ్డును తవ్వి వదిలివేయడంతో ప్రమాదకరంగా మారింది. కాసింగ్ వద్ద మూల మలుపులో పెద్ద గుంతలు ఏర్పడడంతో నీరు నిలిచి కుంటను తలపిస్తుంది. రోడ్డు వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో హైవేపై వెళ్లే వాహనాలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

- తిరుపతిరెడ్డి, సిద్దన్నపేట

నిర్లక్ష్యానికి 'నిలువెత్తు' నిదర్శనం

- రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు
- ఆదమరిస్తే ప్రమాదాలు

మిరుదొడ్డి(దుబ్బాక): అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం, కాంట్రాక్టర్‌కు నిర్మించడమే లక్ష్యం. ఫలితంగా సీసీ రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభం నిలిచింది. దీంతో అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండానే సదరు కంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మించాడు. దీంతో విద్యుత్ స్తంభం రోడ్డు మధ్యలో ఉండటంతో నానాతంటాలు పడాల్సి వస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం



గొల్లపల్లి గ్రామంలో..

ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు?

అక్కన్నపేట(హుస్నాబాద్): విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యమో.. అధికారుల అలసత్వమో తెలియదు. మండలంలోని గొల్లపల్లిలో ఇటీవల సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాన్ని ఉంచి నిర్మించారు. ఈ సీసీ రోడ్డు గుండానే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించండి

మంత్రి వివేక్‌కు డీలర్ల సంఘం నేతల వినతి



మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

జగదేవ్‌పూర్(గజ్వేల్): రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని రేషన్ డీలర్ల సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు రమేశ్ ఆదివారం జగదేవ్‌పూర్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గౌరవ వేతనం ప్రకటించడంతోపాటు క్వింటాలుకు రూ.300ల కమీషన్ ఇవ్వాలని, ప్రతి ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వేబ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. డీలర్లు ఎవరైనా మృతి చెందితే వారి దహన సంస్కారాలకు రూ.లక్ష ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ చేసి హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు అన్నపూర్ణ, దయాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు..

సిద్దిపేటజోన్: కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. డబ్బులు ఇవ్వనిదే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు రావనే విషయాన్ని త్వరలో బహిర్గతం చేస్తామని చెప్పారు. అభివృద్ధి నిధులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సమావేశంలో నాయకులు మోహిజ్, హైమద్, సాయి ప్రేమ్, రాములు, చాంద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రులకు మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ సన్మానం



మిత్రులను సన్మానిస్తున్న ఫారూఖ్

సిద్దిపేటజోన్: స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ తన మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహానికి మించినది ఏదీ లేదన్నారు. 50 యేళ్లుగా అందరం ఎంతో స్నేహపూర్వకంగా ఉంటున్నామని చెప్పారు. సికిందర్, నర్సింహులు, మల్లేశం, కిష్టయ్య, రమేశ్, కాశీనాథ్, కుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఎరువులను విక్రయించొద్దు

మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ

కొమురవెల్లి(సిద్దిపేట): పలు కంపెనీలకు చెందిన ఎరువుల నమూనాలను మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ సేకరించారు. వాటిని ల్యాబ్‌కు పంపి ఫలితాలు వచ్చే వరకు కొన్ని కంపెనీల ఎరువులు విక్రయించవద్దని దుకాణాదారులను ఆదేశించారు. సాక్షిలో ఆదివారం ప్రచురితమైన 'నకిలీ ఎరువుల కలకలం' అనే కథనానికి ఆమె స్పందించారు. వెంటనే మండలంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో రైతులకు నష్టం కలిగించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారు సూచించిన వాటినే విక్రయించాలని కోరారు. అదే విధంగా రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు చెందిన రశీదులను తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

సాక్షి ఎఫెక్ట్..



మర్రిముచ్చాలలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వెంకట్రావమ్మ

విచారణ నత్తనడక

సిద్దిపేటకమాన్: గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ నత్తనడకన సాగుతోందని, వేగిరం పూర్తిచేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల కురుమల కంటే దళారులే లాభపడ్డారన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రశాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

13న పింఛన్‌దారుల మహాగర్జన

బెజ్జంకి(సిద్దిపేట): మంద కృష్ణమాదిగ ఆదేశం మేరకు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే ఆసరా, దివ్యాంగుల పింఛన్‌దారుల మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పరశురాములు పిలుపునిచ్చారు. మండలంలోని వీరాపూర్, దేవక్కపల్లె గ్రామాల్లో ఆదివారం పర్యటించి గ్రామ కమిటీలు నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.4 వేలు ఆసరా పెన్షన్, రూ.6 వేలు దివ్యాంగుల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పరశురాములు, రాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాలు కనుమరుగయ్యే దుస్థితి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య



మాట్లాడుతున్న ఎల్లయ్య

గజ్వేల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కోడ్‌ల ఫలితంగా పరిశ్రమల్లో కార్మిక సంఘాలు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్‌లోని ఆ యూనియన్ కార్యాలయంలో ఆదివారం సత్య సూర్య అల్యూమినియం ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక కోడ్‌లను రద్దుచేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు బండ్ల స్వామి, రంగారెడ్డి, సురేశ్, రవిరాజు, సద్దాం, సుధాకర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లిలో శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన జనగామ రాజేంద్రరావు రూ.51,116 అందజేశారు. ఆదివారం ఆలయ చైర్మన్, హుస్నాబాద్ మార్కెట్ డైరెక్టర్ పత్తిపాక త్రిమూర్తికి ఆయన నగదును అందించారు. ఆలయ కమిటీ సభ్యులు రంగయ్య, అనిల్, స్వామిరావు, దుర్గయ్య, సంపత్‌కుమార్, పరంధాములు పాల్గొన్నారు.

ఆలయ భూములు పరిరక్షించాలని వినతి

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జునస్వామి ఆలయ భూములను అధికారులు పరిరక్షించాలని బీజేపీ మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప కోరారు. కార్యకర్తలతో కలసి ఆదివారం ఆమె ఆలయ ఈఓ అన్నపూర్ణకు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ప్రహరీ నిర్మించాలన్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తిచేయాలని కోరారు. అనంతరం బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల కేంద్రంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కృష్ణారెడ్డి, కనకయ్య, కరుణాకర్, నాగరాజు, ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఈఓ అన్నపూర్ణకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ముస్లిం వర్గాన్ని తొలగించాలి..

హుస్నాబాద్: బీసీ రిజర్వేషన్లలో ముస్లిం వర్గాన్ని తొలగించి మొత్తం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఖరారుచేస్తే స్వాగతిస్తామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేశారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, వీరాచారి, వెంకటేశ్, రాంప్రసాద్, రాజేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేణుగోపాల్

ఉద్యమాల ద్వారానే సమస్యలకు పరిష్కారం

టీపీటీఎఫ్ నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వివిధ రకాల సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత టీపీటీఎఫ్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, రాజ ప్రభాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నుంచు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల్ని సద్వినియోగం చేసుకోవాలి



శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

డాక్టర్ దీప్తిరావు

సిద్దిపేటఅర్బన్: మండలంలోని మిట్టపల్లిలోని సురభి వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు కోరారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవల్లో భాగంగా మొదటి సారిగా వెన్నుపూస డిస్క్ శస్త్రచికిత్స చేశామన్నారు. న్యూరో సర్జన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ హజి జహార్ అబ్బాస్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. న్యూరో సర్జరీ సేవలతోపాటు గుండె, కిడ్నీ, డయాలసిస్, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్జరీ చేసిన వైద్యులు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.

స్నేహమేరా.. జీవితం



హుస్నాబాద్: ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతున్న పూర్వ విద్యార్థులు

హుస్నాబాద్/సిద్దిపేటజోన్: ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని 87–88 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకొని సందడి చేశారు. కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, గంగిశెట్టి మహేందర్, అయిత శ్రీధర్, వెంకటరమణ, రామ్మకృష్ణ, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాంనారాయణ తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని 2వ వార్డు ఇమాంబాద్‌లో పిల్లలు ఒకరికొకరు బ్యాండ్‌లు ధరించారు.



సిద్దిపేటజోన్: ఇమాంబాద్ వార్డులో చిన్నారుల ఫ్రెండ్ షిప్ డే